తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం | సూర్యపేట | యాద్రాద్రి భువనగిరి

బుధవారం 08 ఏప్రిల్ 2026 | పేజీలు : 8

Follow :



## రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు నిర్వహించాలి

- ఉపాధి హామీ పనులను సమర్ధవంతంగా నిర్వహించాలి
- జిల్లాలో వేసవిలో త్రాగునీరు ఎద్దడి లేకుండా చూడాలి
- కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** జిల్లాలో వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.మంగళవారం కలెక్టరేట్ లో జిల్లాలోని ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు,తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, మిషన్ భగీరథ, ఆర్ డబ్ల్యూఎస్ అధికారులతో వివిధ శాఖల పనితీరు,చేపట్టవలసిన పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ కు అధికారులు రబీ 2025-26 సీజన్‌కు సంబంధించిన వరి ధాన్యం కొనుగోలులో భాగంగా ఇప్పటివరకు జిల్లాలో మొత్తం 280 సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.వీటిలో దాదాపు అన్ని సెంటర్లు ప్రారంభించి, ధాన్యం కొనుగోలుకు సిద్ధంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిపిసి సెంటర్ ఇన్‌చార్జిలకు సూచిస్తూ, ధాన్యం కొనుగోలుకు అవసరమైన అన్ని రకాల సామగ్రిని టీపీ సెంటర్లలో సిద్ధంగా ఉంచుకోవాలని అన్నారు.కొనుగోలు ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలని ఆదేశించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమర్ధవంతంగా కొనుగోలు ప్రక్రియ నిర్వహించాలన్నారు. జిల్లాలోని అన్ని సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేసి, రైతులకు మెరుగైన సేవలు అందించాలని కోరారు.ఉపాధి హామీ పథకం పనుల గురించి మాట్లాడుతూ గ్రామపంచాయితీలలో సరాసరి 100 మంది కూలీలతో పని చేయించాలని అన్నారు.ఉపాధి హామీలో పనిచేస్తున్న కూలీల అందరికీ ఫేస్ రికగ్నైజేషన్ ద్వారా హాజరు తీసుకోవాలని. నర్సరీలల్లో 100 శాతం జర్మినేషన్ చూడాలని అన్నారు. నర్సరీలకు షేడ్ నెట్ లు ఏర్పాటు చేయాలని, అన్ని రకాల రిజిస్టర్లు నిర్వహించాలని పేర్కొన్నారు.ఉపాధి హామీ నందు అన్ని పనులు యుక్తదార పోర్టల్ నందు గుర్తింపు చేయవలెనని, ముఖ్యంగా నీటి సంరక్షణ పనులు గుర్తించాలని ఆదేశించారు.జిల్లాలో తాగునీటి ఎద్దడి రాకుండా పట్టించమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎక్కడైనా సమస్యలు, ఇబ్బందులు కలిగితే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు.ఎఫ్ఐఆర్ మ్యాపింగ్ వేగవంతం చేయాలని, బిఎల్ఓ వెరిఫై చేసి మ్యాపింగ్ ప్రోగ్రాం చేయాలని, బూత్ లెవెల్ ఏజెన్సీలను నియమించాలని అన్నారు.ఫారం పెండెన్సీ పూర్తిచేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ కె.సీతారామారావు, డిఎస్ఓ మోహన్ బాబు, సిపిఓ కిషన్, డిపిఓ యాదగిరి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రిని కలిసిన బీజేపీ నాయకులు



**భద్రాచలం ఏప్రిల్ 07 (జనంసాక్షి)** కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి ని బిజెపి ఓబీసీ మోర్చా భద్రాద్రి జిల్లా ఉపాధ్యక్షులు పి, సి, కేశవ్ మర్యాదపూర్వకంగా హైదరాబాద్‌లో మంత్రి స్వగృహంలో మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా భద్రాద్రి సీతారామచంద్ర స్వామి కల్యాణ తలంబ్రాలు, ప్రసాదాలను మంత్రికి అందజేశారు. భద్రాచలం క్షేత్ర ఆధ్యాత్మిక ప్రాధాన్యతను వివరించారు. అనంతరం జిల్లాలో పార్టీ బలోపేతం, ప్రజా సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గంధమల్ల ఆనంద్ గౌడ్, ఓబీసీ మోర్చా కొత్తగూడెం జిల్లా ఇంచార్జ్ వెంకట్ జన్ను, ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యుడు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## సిఆర్పిఎఫ్ బెటాలియన్ శిబిరానికి
# తుఫాను నష్టం



2లో

## నెలలు గడుస్తున్నా
# అందని మోక్షం

**ముస్తాబైన భవనం ముక్కుతున్న గోడలు ప్రారంభోత్సవానికి నోచుకోని నారాయణపురం పంచాయతీ భవనం**

**ప్రజాధనం వృథా బడిలోనే పంచాయతీ పాలన**



**మాడుగులపల్లి, ఏప్రిల్ 07( జనంసాక్షి):** లక్షలాది రూపాయల ప్రజాధనంతో నిర్మించిన భవనం అది రంగులు అద్ది, అలంకరించి అన్ని పనులు పూర్తి చేశారు కానీ, అది ప్రజలకు ఉపయోగపడకుండానే బూజు పడుతోంది నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలం, నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలోని నారాయణపురం గ్రామ పంచాయతీ నూతన భవనం పరిస్థితి ఇది పనులు వంద శాతం పూర్తయి నెలలు గడుస్తున్నా, నేటికీ ప్రారంభోత్సవం జరగకపోవడంతో అనాథలా దర్శనమిస్తోంది.

**బూజు పడుతున్న గోడలు వెలసిపోతున్న రంగులు**

నిర్వహణ లేకపోవడంతో నూతన భవనం లోపల బూజు పడుతోంది కిటికీలు, తలుపులు దుమ్ముతో **మిగతా 4లో**




## ధాన్యం కొనుగోలు చేయాలని రైతుల ధర్నా

**మిర్యాలగూడ జనంసాక్షి :** రైతులు పండించిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామం వద్ద అద్దంకి నార్కెట్ పల్లి రహదారిపై రైతులు ధర్నా నిర్వహించడం జరిగింది. సోమవారం నాడు రైస్ మిల్లర్లు రైతులకు మధ్య ఘర్షణ జరగడంతో మంగళవారం నాడు రైస్ మిల్లర్లు ధాన్యం కొనుగోలు చేయకుండా నిలిపివేయడం జరిగింది . దీంతో వందలాది ట్రాక్టర్లు హైవే రోడ్డుపై నిలిచిపోవడం జరిగింది దీంతో ఆగ్రహించిన రైతులు అద్దంకి నార్కెట్ పల్లి రహదారిపై సిపిఐ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి వాహనాల రాకపోకలను బంద్ చేయడం జరిగింది.. రైస్ మిల్లర్స్ తో ఎమ్మెల్యే చర్చలు సఫలం.. తిరిగి కొనుగోలు ప్రారంభం.. మంగళవారం నాడు మిల్లర్లు ధాన్యం కొనుగోలు చేయకుండా బంద్ చేయడంతో ఆగ్రహించిన రైతులు ధర్నా చేసిన విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్, డిఎస్పి రాజశేఖర్ రాజు తో కలిసి మిల్లర్స్ అసోసియేషన్ బిల్డింగ్ లో రైస్ మిల్లర్స్ తో అత్యవసర సమావేశం నిర్వహించడం జరిగింది . రైతులు తెచ్చిన ధాన్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో కొనుగోలు చేయాలని ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధరకు కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే గారిని ఆదేశించడం జరిగింది స్పందించిన రైస్ మిల్లర్లు వెంటనే కొనుగోలు ప్రారంభించడంతో రైతులు ఆందోళన విరమించడం జరిగింది.



# అందరికీ ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం




## ప్రపంచ ఆరోగ్యదినోత్సవ ర్యాలీలో పాల్గొన్న డీఎంహెచ్వో తుకారాం రాథోడ్

**బూర్గంపహాడ్ ఏప్రిల్ 07 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- మానవ జీవితంలో ప్రతిఒక్కరికీ ఆరోగ్యంపై శ్రద్ధ ఉండాలని... ఆరోగ్యంపై శ్రద్ధ చూపినప్పుడే జీవితం సాఫీగా సాగుతుందని డీఎంహెచ్వో తుకారాం రాథోడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన బూర్గంపహాడ్లో ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మోరంపల్లిబంజర్ పీహెచ్సీ సిబ్బంది తో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ కేజీబీవీ పాఠశాల ప్రాంగణం నుంచి ప్రారంభమై బస్టాండ్ వరకు సాగింది. అనంతరం కేజీబీవీ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఆరోగ్య సిబ్బందికి ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ పలు సూచనలు చేశారు. ఆరోగ్య ప్రాముఖ్యత కోసం విద్యార్థులు తీసుకోవాల్సిన, పాటించాల్సిన అంశాలను వివరించారు. తొలుత పీహెచ్సీలో రికార్డులు పరిశీలించి ఆశాలు, ఆరోగ్య సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. ఆశాలు, ఆరోగ్య సిబ్బందికి సమావేశం నిర్వహించి గర్భిణీ మహిళల నమోదు, అధిక ప్రమాద గర్భధారణల గుర్తింపు, నిర్వహణ ప్రారంభదశలో ఏఎన్సీ నమోదు మెరుగుదలపై అవగాహన కల్పించారు. రోగుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వారికి అందుతున్న వైద్యంపై దృష్టి సారించాలన్నారు. అనంతరం భద్రాచలంలో జరిగే ఏడు ఉపకేంద్రాల ఆశా కార్యకర్తల దినోత్సవ కార్యక్రమానికి డిప్యూటీ డీఎంహెచ్వో శ్రీధర్తో కలిసి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బంజర్ వైద్యులు నవీన్, డీపీఎంవో మోహన్, ఎంపీహెచ్ఐవో రవి, ఏఎన్ఎంలు, సూపర్వైజర్లు, ఆశాలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



# నిరసన దీక్షలను పట్టించుకోని ఐటీసీ యాజమాన్యం

## కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ డిమాండ్

**బూర్గంపహాడ్ ఏప్రిల్ 07 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- కాంట్రాక్టు కార్మికులు తమ సమస్యల సాధన కోసం చేపట్టిన నిరసన రిలేదీక్షలను ఐటీసీ యాజమాన్యం పట్టించుకోవడంలేదని రానున్న రోజుల్లో సమ్మెబాట పట్టి తమ హక్కులు, సమస్యలు సాధించుకుంటామని కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ కన్వీనర్ పాటి సోమిరెడ్డి, కో-కన్వీనర్లు సానికొమ్ము రామచంద్రారెడ్డి, బల్లెం నాగయ్య, ఎండీ యాకూబ్పాషాలు డిమాండ్ చేశారు. మంగళవారం రిలేనిరాహారదీక్షలు 13వ రోజుకు చేరుకోవడంతో దీక్షలకు బీఆర్ఎస్ నాయకులు, ఉద్యమకారుడు పొడియం నరేందర్తో పాటు జేఏసీ సభ్యులు కందాల వెంకటరెడ్డి, చుక్కపల్లి బాలాజీ, జాన్సన్, సుంకిరెడ్డి వెంకటరెడ్డిలు సంఘీభావం తెలిపి కార్మికుల సమస్యలు సాధించేంతవరకు వారికి అండగా ఉంటామన్నారు. జేఏసీ సభ్యులు నర్సింహారావు, యలం కుమార్, బొర్ల వెంకటేశ్వర్లు, సందీప్లు దీక్షల్లో కూర్చోగా వారికి పూలమాల వేసి దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జేఏసీ బాధ్యులు మాట్లాడుతూ 13 రోజులు కావస్తున్నా ఐటీసీ యాజమాన్యం కార్మికుల ఇబ్బందులను గుర్తించడంలేదని, వారి సమస్యలను గాలికొదిలేస్తుందని, రానున్న రోజుల్లో నిరసన దీక్షలు మరింత ఉధృతం చేయడంతో పాటు అవసరమైతే సమ్మెకు సైతం దిగుతామని హెచ్చరించారు. సమ్మె చేసైనా హక్కులను సాధించి సమస్యలు పరిష్కరించేలా యాజమాన్యంపై వత్తిడి తెస్తామన్నారు. ఇప్పటికైనా ఐటీసీ యాజమాన్యం కాంట్రాక్టు సమస్యలపై చర్చలకు పిలవాలని లేదంటే పోరాటం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ దీక్షల్లో కాంట్రాక్టు కార్మికులు, జేఏసీ సభ్యులు పాల్గొన్నారు.

# మహనీయుల జయంతి వేడుకలకు సన్నాహాలు ప్రారంభం

- బైక్ స్టికర్ ఆవిష్కరణ
- ఏప్రిల్ 14న 'భీమ్ యాత్ర'ను శాంతియుతంగా నిర్వహించా లని ఎస్పీ ఆకాంక్ష యాదవ్ సూచనలు



**భువనగిరి, ఏప్రిల్ 7 (జనంసాక్షి)**
మహనీయుల జయంతి ఉత్సవాలను విజయవంతం చేయడానికి చేపట్టిన కార్యక్రమాల్లో భాగంగా బైక్ స్టికర్ను జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఆకాంక్ష యాదవ్ ఆవిష్కరించారు. అనంతరం బైక్లకు స్టికర్లు అతికించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఏప్రిల్ 14న నిర్వహించనున్న 'భీమ్ యాత్ర'ను సమరస్యపూర్వక వాతావరణంలో ప్రశాంతంగా నిర్వహించేందుకు నిర్వాహకులు సమగ్ర కార్యాచరణతో ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బట్టు రామచంద్రయ్య, బర్రె జహంగీర్, బండారు రవివర్ధన్, మార్కెట్ కమిటీ చైర్మన్ కనుకుంట్ల రేఖ బాబు రావు, సురుపంగా శివలింగం, దుబ్బ రామకృష్ణ మాదిగ, ఇటుకల దేవేందర్ మాదిగ, కర్తల శ్రీనివాస్, కుతడి సురేష్, నాగరం శంకర్, కారుపటి రాజు, కనుకుంట్ల రమేష్ కోటి, బండారు శివశంకర్, బండారు జహంగీర్, గోపే బాబు, క్యాసాగళ్ల చందు, ఎమ్.డి. కరీం, గాయపక శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సన్ రైజ్ కోచింగ్ సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

- అన్ని పోటీ ప్రవేశ పరీక్షలకు ఉత్తమమైన కోచింగ్ సెంటర్..
- ఉత్తమ విద్య- ఉజ్వల భవిష్యత్తు సన్ రైజ్ తోనే సాధ్యం ..



**దేవరకొండ ఏప్రిల్ 7 (జనంసాక్షి)**
విద్యార్థులు తమ లక్ష్యాన్ని సాధించే వరకు సన్ రైజ్ కోచింగ్ సెంటర్లను సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని డిండి రోడ్డులోని పాత కవిత బి-ఎడ్ కాలేజ్ భవనంలో నూతనంగా ఏర్పాటు చేసిన సన్ రైజ్ కోచింగ్ సెంటర్ కు వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవరకొండ ప్రాంతంలోని విద్యార్థులకు ఇంత మంచి సౌకర్యం కలిగిస్తున్న కోచింగ్ సెంటర్ యాజమాన్యానికి ధన్యవాదాలు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ యొక్క కోచింగ్ సెంటర్లో నవోదయ విద్యాలయం, స్టేట్ సైనిక్ స్కూల్,ఆల్ ఇండియా సైనిక్ స్కూల్, .రాష్ట్రీయ మిలిటరీ స్కూల్,గురుకుల పాఠశాల, ఏకలవ్య పాఠశాల వంటి పోటీ పరీక్షలకు రెసిడెన్షియల్ / సెమి రెసిడెన్షియల్ / డే స్కాలర్ సౌకర్యాలతో, నవోదయ పూర్వ విద్యార్థులచే నిర్వహిస్తున్నటువంటి ఈ యొక్క అవకాశాన్ని దేవరకొండ ప్రాంత ప్రజలు మరియు పరిసర ప్రాంత ప్రజలు అందరూ వినియోగించుకోవాలని కోరారు. పోటీ పరీక్షల్లో విజయం సాధించడానికి నిపుణులైన ఫ్యాకల్టీ చే సబ్జెక్టులపై పట్టు సాధించడానికి, అనుభవజ్ఞుల మార్గదర్శకత్వంలో, క్రమశిక్షణతో సన్ రైజ్ కోచింగ్ సెంటర్ ను ఉపయోగించుకోవాలని కోచింగ్ సెంటర్ యాజమాన్యం కేతావత్ మంజు నాయక్,కేతావత్ జైపాల్ సింగ్, కేతావత్ గౌతమి తెలిపారు. ఈ కార్యక్రమంలో నేరేడుగొమ్ము మండల అధ్యక్షుడు లోకసాని కృష్ణయ్య, మాజీ జెడ్పిటిసి నేనావత్ బాలు, మాజీ ఎంపిటిసి గడ్డం వెంకటయ్య మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# ప్రపంచ ఆరోగ్య దినోత్సవ ర్యాలీ

## జీవనశైలిలో మార్పు తప్పనిసరి : డిఎంహెచ్ఓ డా.పెండెం వెంకటరమణ




**నూతనకల్ ఏప్రిల్ 7 (జనంసాక్షి)**
ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని "ఆరోగ్యం కోసం ఐక్యంగా -విజ్ఞాన శాస్త్రం అండతో"ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతనకల్ ఆధ్వర్యంలో ప్రజలలో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడానికి ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు మండల కేంద్రంలో మంగళవారం ర్యాలీ నిర్వహించడం జరిగింది "ఆరోగ్యమే మహాభాగ్యం" అనే నినాదంతో శుభ్రమైన పరిసరాలు, సమతుల్య ఆహారం, వ్యాయామం, మానసిక ఆరోగ్యం, తల్లీ-శిశు ఆరోగ్యం, అంటువ్యాధుల నివారణ వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్వో డా.పెండెం వెంకటరమణ, మండల వైద్యాధికారి డా.ఆశ్రిత మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరచుకోవాలని సూచించారు సమయానికి టీకాలు తీసుకోవడం భోజనానికి ముందు చేతులు శుభ్రంగా కడుక్కోవడం శుభ్రమైన తాగునీరు వినియోగించడం, పొగ త్రాగడం మరియు మద్యపానం నివారించడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని, భ్రూణ హత్యలను ప్రోత్సహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు గర్భిణీ స్త్రీలు బాలింతలు చిన్నారులు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని అవసరమైన పోషకాహారం ఎక్కువగా ఆకుకూరలు పండ్లు తీసుకోవాలని సూచించారు అనంతరం డిఎంహెచ్ఓ వెంకటరమణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి పలు రికార్డులను పరిశీలించడం జరిగింది హెచ్పివి వ్యాక్సిన్ తీసుకున్న బాలికలతో మాట్లాడడం జరిగింది ఎక్కువ మొత్తంలో యువతులు వ్యాక్సిన్ తీసుకునే విధంగా అవగాహన కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ చరణ్,సూపర్ వైజర్ చిన్ని, ఆరోగ్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి









**సూర్యాపేట(జనంసాక్షి):** ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు.మంగళవారం సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని రాయినిగూడెం, పిల్లలమర్రి, కుడకుడలో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఐకేపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు.రైతులకు మద్దతు ధర అందిం చాలన్నారు.మహిళా సంఘాలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో అప్పటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.నేడు రాష్ట్రంలోని సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం సన్నాలు పండిస్తున్న రైతులను ప్రోత్సహించడానికి క్వింటాకు 500 బోనస్ అందిస్తున్నట్లు గుర్తు చేశారు.రైతులకు ఉచిత కరెంట్, రుణ మాఫీ, రైతు భరోసా, మద్దతు ధర, 500 బోనస్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు.దేశంలో ఏ రాష్ట్రం లేని విధంగా తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని తెలిపారు. అందుకోసమే రాష్ట్రంలో సన్నాలు పండించే రైతులను ప్రోత్సహిస్తుందని అన్నారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే పంటను అమ్మాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు వెంకటి శేఖర్ రెడ్డి,ఎలుగూరి ఇందిరా వీరయ్య గౌడ్,కోడి నాగరాజు, బానోతు సైదులు,కుంభం రాజేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరీం,నాయకులు కోడి శివ, పందిరి మల్లేష్, ఏలుగూరి వెంకటేష్ గౌడ్, ఉపేందర్ రెడ్డి, డీఎంసీ రమేష్ నాయక్, ఏడిఎం సిలు వసంత్, రేణుక, టీఎంసీ శ్వేత, సిఓలు సువర్ణ, రోజా, ఆర్పీలు సంధ్యారాణి, శిరీష, ఐకెపి కేంద్రాల నిర్వాహకులు వినోద, జ్యోతి, సునిత, సోమమ్మ, మంజుల, కోటమ్మ, గౌతమి, ధనలక్ష్మి, పనీమా, రమణ, పద్మ, అనిత, సునీత, సుజాత, నాగమ్మ, మంజుల, పద్మ, బక్కమ్మ, సకీరా, రాజ్యకళ,నాగమణి, కవిత, లక్ష్మి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.





### మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలో

# ఘనంగా ఫేర్వెల్ పార్టీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 7 (జనంసాక్షి)** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల కామారెడ్డి నందు మంగళవారం ఫేర్ వెల్ పార్టీ ఘనంగా నిర్వహించడం జరిగింది. డిగ్రీ ప్రథమ, ద్వితియ సంవత్సర విద్యార్థులు, తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమం లో భాగంగా విద్యార్థులంతా ఎంతో ఉత్సాహంతో ఆట పాటలతో అలరించారు. మరియు మిస్ ఫేర్ వెల్ పోటీలో మిస్ ఫేర్ వెల్ గా ఐ. శ్రీజ, మిస్ టాలెంట్ గా కృష్ణవేణి, మిస్ స్టైలిష్ గా నవనీత మరియు డి. కృష్ణవేణి లు గెలుపొందారు. వీరిని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. శోభారాణి కిరీటం తో సత్కరించారు.ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్ ఎస్. కృష్ణవేణి,కల్చరల్ కమిటీ కో ఆర్డినేటర్ గాయత్రీ రమ్య అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



# వేసవిలో నీటి ఎద్దడి నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలి

✧తాగునీటి ఎద్దడి నివారణకు పకడ్బందీ ప్రణాళిక

✧అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను వేగవంతం చేయాలి



**సూర్యాపేట(జనంసాక్షి):** వేసవిలో నీటి ఎద్దడి నివారణ కు తక్షణ చర్యలు చేపట్టాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. మంగళ వారం జిల్లా కేంద్రంలోని బాలాజీ గ్రాండ్ బ్యాంకెట్ హాల్‌లో మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్, మున్సిపల్ సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. వేసవి కాలంలో త్రాగునీటి ఎద్దడి రాకుండా ఆర్ డబ్ల్యుఎస్, పబ్లిక్ హెల్త్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏఐసీసీ సభ్యులు సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకొని త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా పకడ్బందీ ప్రణాళిక రూపొందించాలని అన్నారు.వేసవి ప్రారంభమైన దృష్ట్యా నీటి ఎద్దడి తలెత్తే అవకాశం ఉన్న విలీన గ్రామాలలోని వార్డులలో ముందస్తుగా గుర్తించి ప్రణాళిక బద్దంగా మిషన్ భగీరథ నీరు క్రమం తప్పకుండా సరఫరా అయ్యేలా చూడాలన్నారు. గత సంవత్సరం నీటి ఎద్దడిని ఎదుర్కొన్న వార్డులలో సమస్య పునరావృతం కాకుండా చూడాలని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. మిషన్ భగీరథ ఏఈలు క్షేత్ర స్థాయిలో తిరిగి త్రాగునీటి సరఫరాలో ఉత్పన్నమయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి సరిచేయాలని అన్నారు.అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, తవ్విన గోతులను వెంటనే పూడ్చి, రోడ్లను యథాస్థితికి తీసుకురావాలని పనులపై ఎప్పటికప్పుడు మున్సిపల్ అధికారులు పర్యవేక్షించాలని అన్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ సిహెచ్ హన్మంతరెడ్డి, మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్ అధికారులు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మద్యం పట్టివేత

**చౌటుప్పల్, ఏప్రిల్ 7(జనంసాక్షి)** చౌటుప్పల్ మండల పరిధిలోని చిన్నకొండూరు గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఒక వ్యక్తిని పోలీసులు పట్టుకున్నారు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం ఉదయం సుమారు 10:15 గంటల సమయంలో చిన్నకొండూరు గ్రామంలోని ఓ కిరాణా దుకాణంలో అక్రమ మద్యం అమ్మకాలు జరుగుతున్నట్లు పోలీసులకు నమ్మదగిన సమాచారం అందింది. దీంతో వెంటనే స్పందించిన పోలీసులు సదరు దుకాణంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సోదాల్లో బీర్లు22,రాయల్ స్టాగ్ 01, సిగ్నేచర్ 03, రాయల్ స్టాగ్ 02 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు.ఈ మేరకు నిందితుడు పూర కర్ణాకర్ (44)పై సిఐ జి.మన్మథ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మండల అభివృద్ధికి కృషి చేయండి

### నూతన తహసీల్దార్‌కు విజ్ఞప్తి

### అశ్వరావుపేట మున్సిపాలిటీ మండల తాసిల్దార్ డి కిషోర్

**అశ్వరావుపేట ఏప్రిల్ 7 (జనంసాక్షి):** మంగళవారం బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారిని ఈరోజు వాసవి క్లబ్ మరియు ఆర్యవైశ్య సంఘం వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఈ సందర్భంగా శాలువా కప్పి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు ప్రజలకు పారదర్శకంగా సేవలు అందిస్తూ మండల అభివృద్ధికి కృషి చేయాలని వారు కోరారు .ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారువాసవి క్లబ్ జోన్ చైర్మన్ జల్లిపల్లి దేవరాజు మహాత్మా ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ ,అధ్యక్షులు సమయమంతులమోహన్ గంగాధర్,సెక్రెటరీ ఉప్పల పవన్ కుమార్ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం మాజీ అధ్యక్షులు ముత్తా సుమాకర్ ఆర్యవైశ్య



సంఘం మండల మాజీ అధ్యక్షులు కొణిజర్ల ఉమామహేశ్వ, కంచర్ల భాస్కర్, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు లోకనాథ్ గుప్తా, దూపకుంట్ల శ్రీనివాసరావు, నడిపల్లి చందు, తడికి మల్ల సురేష్,మోదలగు వారు పాల్గొనడం జరిగినది.

# ప్రజల పక్షాన సిపిఐ నిరంతర పోరాటం

## సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహ రెడ్డి

**కొండమల్లేపల్లి, ఏప్రిల్ 7 (జనంసాక్షి):** సమాజంలో అంతరాలు లేని సమ సమాజ నిర్మాణమే ధ్యేయంగా పనిచేసే ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అని భారత దేశంలో 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న విప్లవకర పార్టీ కూడా సిపిఐ మాత్రమే అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహ రెడ్డి అన్నారు. కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఇంటింటికి సిపిఐ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ సమాజంలో మనుషుల మధ్య విభజన రేఖలు గీసి కులం మతం ప్రాంతం అనే తేడాతో విభజనలు చేస్తున్నారని ఇది మానవ సమాజానికి మంచిది కాదని సిపిఐ ఎప్పుడు భావిస్తుందన్నారు. సమాజంలో ప్రజల పట్ల ఉన్న వివక్షత పోవాలని మనుషులంతా సమానమైన ఉన్నతమైన వ్యవస్థ రావాలని ఆయన పిలుపునిచ్చారు. దశాబ్దాలుగా గ్రామాల్లో పట్టణాల్లో పేరుకుపోయిన ప్రజా సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని పోరాటం చేస్తుంది సిపిఐ అని ఆయన గుర్తు చేశారు. దేశ స్వాతంత్ర ఉద్యమం నుంచి మొదలుకొని తెలంగాణ సాయుధ పోరాటంలో ఐదు వేల మంది అమరవీరుల ప్రాణాలు తర్పణ ఇచ్చిన ఘన చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ అన్నారు. ప్రజల మధ్య ప్రజలకై పని చేసే సిపిఐ పార్టీని బలపరిచి ముందుకు నడిపించాలని ప్రజలకు ఆయన కోరుకున్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం యుద్ధాన్ని అడ్డుపెట్టుకొని నిత్యవసర



సరకుల ధరల పెంచుతున్నా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, మండల కార్యదర్శి గుమ్మకొండ వెంకటేశ్వర్ రెడ్డి, సహాయ కార్యదర్శి పెరకేటి వెంకటాచారి, జిల్లా కౌన్సిల్ సభ్యులు డి. సుదర్శన్ రెడ్డి, వల్లమల ఆంజనేయులు, సొమ్లా నాయక్, కల్లు చరణ్ రెడ్డి పి. శ్రీనివాస్, పి వీరస్వామి, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.



# పెనుగొండ ఉపేంద్రరావు సరితల పుట్టినరోజున సేవా కార్యక్రమాలు

**వైరా (జనంసాక్షి)**
ఏప్రిల్ 7 న లయన్స్ రీజన్ సెక్రటరీ పెనుగొండ ఉపేంద్రరావు సరితల పుట్టినరోజు పురస్కరించుకొని లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు బుచ్చి రామారావు ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని, వారు గత 12 సంవత్సరాలుగా లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు జిల్లా మహిళా కోఆర్డినేటర్ 12వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి మాదినేని సునీత అన్నారు స్థానిక వినాయక మందిరం నందు పూజా కార్యక్రమాల అనంతరం అక్కడ ఉన్నటువంటి గోశాలకు గో గ్రాసం మరియు పలువురు మహిళలకు చీరలు పంపిణీ చేసిన సందర్భంగా వారు పాల్గొని మాట్లాడినారు అనంతరం ప్రధాన రహదారి వెంబటి ఎండలో సోడాల వ్యాపారం నిర్వహిస్తూ జీవనాన్ని పోషించుకుంటున్న వ్యాపారికి లయన్స్ గొడుగును డిస్టిక్ చైర్పర్సన్ అంజిరెడ్డి సహకారంతో పంపిణీ చేసినారు ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్వాహకులు అనంతరామయ్య లయన్స్ కోశాధికారి గద్దె నీరజ సభ్యులు నంబూరు రామారావు, మాదినేని ప్రసాదు, పెనుగొండ రిషి వర్ష ,నల్లమోతు లక్ష్మీనారాయణ, కొమిరిశెట్టి శ్రీధర్, కట్ల సురేష్, నూకల ప్రసాదు, మరికంటి రాంగోపాల్, పదిమల పుష్పలత, కొల్ల రాంబాబు తదితరులు పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసినారు.

# నెలలు గడుస్తున్నా అందని మోక్షం

నిండిపోయి, కొత్త భవనం కాస్తా పాత భవనంలా మారుతోంది మరోవైపు, పంచాయతీ పాలన మాత్రం స్థానిక ప్రభుత్వ పాఠశాల గదుల నుంచి సాగుతోంది సొంత భవనం అందుబాటులో ఉన్నా, పాఠశాల విద్యార్థులకు ఇబ్బంది కలిగిస్తూ అక్కడే కార్యాలయం నడపడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి ప్రజాప్రతినిధుల ప్రోటోకాల్ కోసమో లేక రాజకీయ కారణాల వల్లో ఈ ఆలస్యం జరుగుతోందని గ్రామస్థులు మండిపడుతున్నారు ఈ విషయమై మాడుగులపల్లి ఎంపీడీవో సంగీత ని వివరణ కోరగా నారాయణపురం గ్రామ పంచాయతీ భవన పనులు పూర్తయిన మాట వాస్తవమేనని అంగీకరించారు కొన్ని సాంకేతిక కారణాల వల్ల ప్రారంభోత్సవం ఆలస్యమైందని, త్వరలోనే ఉన్నతాధికారుల సమన్వయంతో భవనాన్ని ప్రారంభించి, కార్యాలయాన్ని నూతన భవనంలోకి మారు స్తామని ఆమె వివరణ ఇచ్చారు అధికారులు హామీలకే పరిమితం కాకుండా, తక్షణమే స్పందించి భవనాన్ని ప్రారం భించాలని నారాయణపురం గ్రామస్తులు కోరుతున్నారు పాఠశాల నుంచి పంచాయతీ కార్యాలయాన్ని మార్చి, విద్యార్థులకు ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు ప్రజాధనంతో కట్టిన ఆస్తి పాడుకాకముందే పాలకులు కళ్లు తెరవాలని హితవు పలుకుతున్నారు.




# ఎల్లమ్మ ఆలయం వద్ద చలివేంద్రం ప్రారంభం

**కనగల్లు, ఏప్రిల్ 7 (జనంసాక్షి)**
ధర్వేశిపురం శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద భక్తుల సౌకర్యార్థం చలివేంద్రాన్ని నల్లగొండ నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎల్లమ్మ ఆలయం వద్ద ప్రతిరోజు వేలాదిమంది భక్తుల వస్తున్నందున వేసవిదృష్ట వారి దాహార్తిని తీర్చుటకు సురక్షితమై న చల్లటి నీటిని అందుబాటులో ఉంచడానికి చలివేంద్రాన్ని ప్రారంభించడం శుభ సూచకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి అంబటి నాగిరెడ్డి, ఐదవ డివిజన్ కార్పొరేటర్ పున్న గణేష్, మాజీ చైర్మన్ చీదేటి వెంకటరెడ్డి మంత్రిగారి పర్సనల్ సెక్రటరీ మధుసూదన్ రెడ్డి, ధర్వేశిపురం సర్పంచ్ రాయల శేఖర్, పర్వతగిరి సర్పంచ్ ముత్తయ్య, ఉపసర్పంచ్ చనగోని నవ్య అనిల్ గౌడ్, ఆలయ ప్రధాన అర్చకులు నాగోజు మల్లాచారి, అర్చకులు గాదే దామోదర్ రావు ఆలయ సీనియర్ అసిస్టెంట్లు జే చంద్రయ్య గౌడ్, జి నాగేశ్వరరావు జూనియర్ అసిస్టెంట్ కూ సం ఉపేందర్ రెడ్డి, రాజయ్య, కే నాగరాజు, ఆంజనేయులు, వెంకటయ్య, రాజు, శ్రీకర్, తదితరులు ఉన్నారు.

# సమాజ సేవలో అల్లు అర్జున్ ఫ్యాన్స్ ముందుండటం ప్రశంసనీయం- సిఐ నాగరాజు




**భద్రాచలం ఏప్రిల్ 07 (జనంసాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమాజ సేవలో అల్లు అర్జున్ ఫ్యాన్స్ ముందుండడం ప్రశంసనీయమని పట్టణ సీఐ నాగరాజు అన్నారు. భద్రాచలంలో అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హెచ్ పి వి వ్యాక్సిన్ గురించి విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మహిళల్లో గర్భసంచి మరియు సర్వైకల్ క్యాన్సర్ నివారణ కోసం తీసుకోవాల్సిన హెచ్ పి వి వాక్సిన్ యొక్క ఆవశ్యకతని తెలియపరుస్తూ 9 సంవత్సరాల బాలికల నుండి 45 సంవత్సరాలు నిండిన మహిళల వరకు ఈ వాక్సిన్ తప్పక వేయించుకోవాలని అవగాహన కల్పించే వాల్ పోస్టర్ ని మంగళవారం భద్రాచలం పట్టణ సీఐ నాగరాజు చేతులు మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా సమాజానికి ఉపయోగ పడే కార్యక్రమలకు శ్రీకారం చుట్టిన అల్లు అర్జున్ ఫ్యాన్స్ ని సి ఐ అభినందించారు. అనంతరం భద్రాచలం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ వైద్య సిబ్బంది పోస్టర్లని ఆవిస్కరించి, ఈ వెక్సిన్ అన్ని ఆసుపత్రులలో లభిస్తుందని, కావున అందరు తప్పకుండ సధ్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం అల్లు అర్జున్ ఫాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సాధనపల్లి చందు, ఉపాధ్యక్షుడు కొప్పుల రాకేష్, రాజేష్, సాయినాధ్, నందు, సాధిక్, రాహుల్ తధితరులు పోల్గొన్నారు.

# సిఆర్పిఎఫ్ బెటాలియన్ శిబిరానికి తుఫాను నష్టం

**భద్రాచలం ఏప్రిల్ 07 (జనంసాక్షి)**
సీఆర్పీఎఫ్ జీ/141 బెటాలియన్ శిబిరానికి తుఫాను వల్ల భారీ నష్టం జరిగింది. చర్ల మండలం ఛత్తీస్గడ్ రాష్ట్ర సరిహద్దు ప్రాంతం చెన్నపురం జేటీఎఫ్ శిబిరంలో మోహరించిన సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్) 141వ బెటాలియన్‌కు చెందిన జీ/141 కంపెనీని తీవ్ర తుఫాను తాకింది. దీనివల్ల శిబిర మౌలిక సదుపాయాలకు భారీ నష్టం వాటిల్లింది. బలమైన గాలులు, తీవ్రమైన తుఫాను పరిస్థితుల కారణంగా, సైనికుల కోసం ఏర్పాటు చేసిన రేకుల పైకప్పు బ్యారక్‌లు పూర్తిగా దెబ్బతిని, అనేక చోట్ల కూలిపోయాయి. ఈ తుఫాను శిబిరంలోని విద్యుత్ పరికరాలు, కంప్యూటర్ వ్యవస్థలు, కూలర్లు ఇతర ముఖ్యమైన పరికరాలకు కూడా గణనీయమైన నష్టాన్ని కలిగించింది. ఈ తుఫాను ప్రభావం వల్ల 141వ సీఆర్పీఎఫ్ బెటాలియన్‌కు భారీ ఆస్తి నష్టం వాటిల్లింది. అయితే, కంపెనీకి చెందిన ఏ జవాన్ సిబ్బంది గాయపడలేదు. సైనికుల భద్రతను నిర్ధారించడానికి, అవసరమైన సేవలను పునరుద్ధరించడానికి యూనిట్ తక్షణ చర్యలు తీసుకుంది. నష్ట అంచనా కొనసాగుతోంది, దెబ్బతిన్న మౌలిక సదుపాయాల మరమ్మత్తు పునరుద్ధరణ కోసం అవసరమైన చర్యలు కొనసాగిస్తున్నారు.



# అంగన్వాడీ కేంద్రానికి భవనం ఏర్పాటు చేసిన డల్లాస్ ఎంఎస్ సెరెంగెటీ

## భవనాన్ని ప్రారంభించిన సీడీపీవో రేవతి



**బూర్గంపహాడ్ ఏప్రిల్ 07 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- డల్లాస్ ఎంఎస్ సెరెంగెటీ (టెక్సాస్-యూఎస్ఏ) ఆర్థికసహకారంతో మండల పరిధిలోని రాజీవ్నగర్ ఆదివాసీ గ్రామంలో నిర్మించిన అంగన్వాడీ కేంద్ర భవనాన్ని ఐసీడీఎస్ సీడీపీవో రేవతి మంగళ వారం ప్రారంభించారు. చిన్నారులు, గర్భిణులు, బాలింతలు అంగన్వాడీ కేంద్రానికి సొంత భవనం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఖమ్మానికి చెందిన సామాజిక సేవకురాలు, ఉపాధ్యాయురాలు రూప్లా నాయక్ కొంగర పురుషోత్తమరావు, రామచంద్రరావుల దృష్టికి తీసుకువెళ్లగా వారు స్పందించి యూఎస్ఏలో ఉన్న కుటుంబసభ్యుల సహకారంతో రూ. 2లక్షలతో నూతన భవనాన్ని నిర్మించారు. ఈ భవనాన్ని ఐసీడీఎస్ సీడీపీవో రేవతి లాంఛనంగా ప్రారంభించి ఐసీడీఎస్ శాఖకు అధికారికంగా అప్పగించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో గర్భిణులకు సీమంత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐటీసీ ఐజీడీ ప్రమీల, సెక్టార్ సూపర్వై జర్లు, అంగన్వాడీ టీచర్లు, గ్రామస్థులు, వార్డుసభ్యులు భీమరాజు, భద్రయ్య, దేవయ్య, జోగయ్య, గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి అండగా ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చికిత్స నిమిత్తం ఆర్థికసాయం అందజేత



**చౌటుప్పల్ ఏప్రిల్ 7 (జనంసాక్షి):** ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడం లో తాము ఎప్పుడూ ముందుంటామని ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ మరో సారి చాటుకుంది. నారాయణపురం మండలం జనగాం గ్రామానికి చెందిన మంచాల మల్లేష్ గత ఆరు నెలలుగా బ్రెయిన్ స్ట్రోక్‌తో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆర్థికంగా వెనుకబడిన ఆ కుటుంబం చికిత్స ఖర్చుల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం ఫౌండేషన్ ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ దృష్టికి వెళ్ళింది. బాధిత కుటుంబ పరిస్థితిపై ఆయన తక్షణమే స్పందించారు. భాస్కర్ ఆదేశాల మేరకు ఫౌండేషన్ డైరెక్టర్ అశోక్ ఆసుపత్రి యాజమాన్యంతో మాట్లాడి, చికిత్స బిల్లులో రూ. 45,000 రాయితీ ఇప్పించారు. దీనికి అదనంగా ఫౌండేషన్ తరపున రూ. 30,000 నగదును ఆర్థిక సహాయంగా అందజేశారు.

### సృజన సాహితీ సంస్థ ఆధ్వర్యంలో

# కవులచే పద్యగానం

## కవి ఎర్ర హరికృష్ణకు ఘన సన్మానం

**తుంగతుర్తి ఏప్రిల్ 7 (జనంసాక్షి)**




సృజన సాహితీ సంస్థ ఆధ్వర్యంలో ఏడు కోలల బాయీ అనే శతకంలోని పద్యాలలో తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన ప్రముఖ రచయిత కవి డాక్టర్ ఎర్ర హరికిషన్ పద్యాలను గానం చేసి విమర్శకుల ప్రశంసలను అందుకున్నారు, నల్లగొండలో నిర్వహించిన డా. శ్రీ ఏనుగు నరసింహారెడ్డి ఐఏఎస్, సంచాలకులు, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ హైదరాబాద్ జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం రాత్రి నల్గొండ టీఎస్ యుటిఎఫ్ కార్యాలయంలో నరసింహారెడ్డి రచించిన ఏడుకోలల బాయి అనే శతకం లోని పద్యాలు 36 మంది కవుల చేత పద్యగానం చేయించారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన కవి పండితులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన ప్రముఖ రచయిత, కవి, పండితుడు, జ్యోతిష సిద్ధాంతి, పంచాంగ కర్త డాక్టర్ శ్రీ ఎర్ర హరికిషన్ మొదటగా పద్యాలను గానం చేసి, వాటితో పాటుగా శ్రీ ఏనుగు నరసింహారెడ్డి పై కూడా అద్భుతమైనటువంటి సీస పద్యాలను రచించి గానం చేసి విమర్శకుల ప్రశంసలను అందుకున్నారు. నిర్వాహకులచే ఘన సన్మానం పొందారు. వీరితో పాటుగా వెలుగుపల్లి తెలుగు భాషోపాధ్యాయులు శీలా అవిలేను కి, డా. మెంతబోయిన సైదులు, శీలం భద్రయ్య లు కూడా సన్మానాలు అందుకున్నారు ఈ కార్యక్రమానికి సృజన సాహితీ సంస్థ అధ్యక్షులు శ్రీ పెరుమాళ్ళ ఆనంద్ సభాధ్యక్షత వహించగా, జాతీయ అవార్డు గ్రహీత డా. శ్రీ ఎం. పురుషోత్తమాచార్యులు ముఖ్యఅతిథిగా విచ్చేయగా, డా. శ్రీ తండు కృష్ణ కౌండిన్య గారు, డా. శ్రీ చింతోజు మల్లికార్జున చారి, డాక్టర్ సి అనిత కుమారి , శ్రీ పెరుమాళ్ల వెంకటేశ్వర్లు , డా. ఇంకోజు శ్రీనివాస్ చారి , డా. సాగర్ల సత్తయ్య, శ్రీ బండారి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పాలిట వరం

### మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దోనూరు జైపాల్ రెడ్డి

**సంస్థాన్ నారాయణపురం,ఏప్రిల్ 07,( జనంసాక్షి):**

సంస్థాన్ నారాయణపురం మండలం మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేశారు.లబ్ధిదారు మండల కేంద్రంలోని చిమిర్యల గ్రామానికి చెందిన దౌల శివకుమార్ కి 28,000 రూపాయలు,గోగుల ధనలక్ష్మి 32,000,చిన్ని జయమ్మ కి 52,000,కొండూరు ఎల్లయ్య కి 60,000 రూపాయలు,ఆరుట్ల కేతమ్మ 38,000 రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించారు.చిమిర్యాల గ్రామానికి మొత్తం లబ్ధిదారులకు 2,10,000 రెండు లక్షల పదివేల రూపాయలు అందించారు.ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులకు సహకరించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి లబ్ధిదారులు, గ్రామ ప్రజలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ దోనూరు జైపాల్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు కేసాని దిలీప్,దౌల నవీన్ కుమార్,ఆరుట్ల కృష్ణ,కేశాని నరేందర్,దండుగుల శ్రీనివాస్,పల్లపు వెంకటేష్,కొండూరు నవీన్ పాల్గొన్నారు.



# అంగన్వాడీల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

**తుంగతుర్తి ఏప్రిల్ 7 (జనంసాక్షి)**

రాష్ట్రంలో అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు. మంగళవారం నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీజ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని అంగన్వాడి సూపర్వైజర్లకు టీచర్లకు చరవాణి లను పంపిణీ చేసి మాట్లాడారు. మహిళలు, చిన్నారుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకోని అంగన్వాడీ వ్యవస్థను బలోపేతం చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోందన్నారు.అంగన్వాడీ టీచర్లు, సూపర్వైజర్లకు సెల్ ఫోన్లు పంపిణీ చేయడం ద్వారా డిజిటల్ సేవలను మరింత అందుబాటు లోకి తీసుకురానున్నట్లు తెలిపారు. దీని ద్వారా ప్రభుత్వ పథకాల అమలు వేగవంతం కావడంతో పాటు సమాచార మార్పిడి సులభతరం అవుతోందని పేర్కొన్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం అంగన్వాడీ రంగంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతు గ్రామీణ ప్రాంతాల్లో మహిళా, శిశు సంక్షేమ సేవలను మెరుగుపర్చడానికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పిస్తోందన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు ప్రభుత్వంపై నమ్మకం ఉంచి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధి ద్వారా గ్రామీణ కుటుంబాలకు నేరుగా ప్రయోజనం చేకూరుతుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన ముఖ్యమంత్రి సహాయ నిది, కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి,స్థానిక తహసిల్దార్ దయానందం, ఎంపీడీవో శేష్ కుమార్, ఎంఈఓ బోయిని లింగయ్య,తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, తుంగతుర్తి,మద్దిరాల, నూతనకల్, నాగారం, మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, అవిల మల్లు, తోడుసు లింగయ్య, నాగం సుధాకర్ రెడ్డి, జిల్లా నాయకులు రేగటి రవి, పట్టణ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు యాదవ్, మాచర్ల అనిల్, కొండ రాజు, పెద్ద బోయిన అజయ్, పచ్చిపాల సుమతి, దాయం ఝాన్సీ రాజిరెడ్డి,వివిధ గ్రామాల సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలను నాయకులు యువజన నాయకులు, పలు మండలాల అంగన్వాడి సూపర్వైజర్లు, టీచర్లు, వివిధ శాఖల అధికారులు, అంగన్వాడీ సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.





## రగ్బీ క్రీడాకారుడికి 20 వేల ఆర్థిక సహాయం

**కొండమల్లేపల్లి, ఏప్రిల్ 7 (జనంసాక్షి):**

క్రీడలలో ఎదగడానికి పేదరికం అడ్డుకారాదని కేఎంపి హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు అన్నారు చింతకుంట్ల గ్రామపంచాయతీ పరిధిలోని డిఎం కుంట గ్రామానికి చెందిన అందుగుల శివలింగ స్వామి అనే క్రీడాకారుడికి కేఎంపి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో మంగళవారం 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. చింతకుంట్ల గ్రామ పంచాయతీ పరిధిలోని డిఎంకుంట గ్రామానికి చెందిన అందుగుల పెద్ద ముత్యాలు పెద్దరమణ దంపతుల కుమారుడు శివలింగ స్వామి దేవరకొండలోని బీసీ గురుకుల పాఠశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. రగ్బీ ఆటపై మక్కువతో ఎనిమిదవ తరగతి నుండే శిక్షణ ప్రారంభించాడు. కోచ్ ల సహకారంతో అంచలంచలుగా ఎదుగుతూ జాతీయస్థాయిలో ఆడే వరకు ఎదిగాడు. పలుమార్లు రాష్ట్ర స్థాయిలో ఆడి పథకాలను సాధించాడు. ఈ నెల 20న బీహార్ రాష్ట్రంలో జరిగే జాతీయ పోటీలో పాల్గొనాల్సి ఉంది. ఆర్థిక సహాయం కోసం కేఎంపి హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులను కోరగా సభ్యుల సహకారంతో 20 వేల ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఏరుకొండ రాము, కూన భానుచందర్, విప్పలపల్లి జితేందర్ యాదవ్, దండు రవికుమార్, అలుగుబెల్లి నాగార్జున రెడ్డి, పి సైదులు, అందుగుల వెంకటేష్, గ్యార యాదగిరి, బొడ్డుపల్లి మల్లికార్జున్, అందుగుల పరమేష్, ఎండి లతీఫ్, పొగాకు మల్లేష్ యాదవ్, భోనగిరి వెంకటేష్, మలికంటి ఆంజనేయులు, భూతరాజు అంజన్ కుమార్, మహేందర్, సత్యం, రాజేందర్, విఠల్ తదితరులు పాల్గొన్నారని పేర్కొన్నారు.



### అనంతారం గ్రామంలో

## ఆరోగ్య లక్ష్మి కమిటీ ఎన్నిక

### చైర్ పర్సన్ గా మామిడి విజయలక్ష్మి వెంకట్

**పెన్ పహాడ్ ఏప్రిల్ 07 (జనంసాక్షి) :**

మండల పరిధిలోని అనంతారం అంగన్వాడి కేంద్రం -3 లో అంగన్వాడి స్థాయి పర్యవేక్షణ సహాయ కమిటీ (ఏ ఎల్ ఎం ఎస్ సి)ని మంగళవారం స్థానిక సర్పంచ్ మామిడి శోభ శ్రీనివాస్, అంగన్వాడి సూపర్వైజర్ స్వప్న ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కమిటీ చైర్ పర్సన్ గా మామిడి విజయలక్ష్మి వెంకట్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా మామిడి శ్రావణి, గర్నె శిరీష, గార్లపాటి మమత, మామిడి అక్కమ్మ, సబిత, విజయ్ కుమార్,సిరి నందిత ఆరాధ్య, బక్కారెడ్డి రాణి,కమిటి కన్వీనర్ గా అంగన్వాడి టీచర్ బి వసంత ఎన్నికయ్యారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అంగన్వాడి సేవలను గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నూతన చైర్పర్సన్ మాట్లాడుతూ అంగన్వాడి అందించే సేవలను లబ్ధిదారుల అభివృద్ధికి తోడ్పడతాయని అంగన్వాడి కేంద్రాన్ని ఉత్తమ అంగన్వాడి కేంద్రంగా గుర్తింపు తెచ్చేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ షేక్ జానిమియా, మామిడి వెంకట్, గ్రామ పెద్దలు మామిడి శ్రీనివాస్, లబ్ధి దారులుభీంపంగిమంజుల,స్వప్న,పద్మ, నాగమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని మైనాకు మెరుగైన వైద్యం అందించాలి

**కోదాడ,( జనంసాక్షి):**

కోదాడ పట్టణంలో ఓ ఇంజనీరింగ్ కళాశాల భవనం పైనుంచి ఇటీవల ప్రమాదవశాత్తు జారిపడిన విద్యార్థిని మైనాకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని ఎమ్మార్పీఎస్ తెలంగాణ కార్మిక శాఖ రాష్ట్ర అధ్యక్షుడు చింతాబాబు మాదిగ యాజమాన్యాన్ని కోరారు. మంగళవారం కళాశాలకు రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న ఆదేశాల మేరకు స్థానిక ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి వెళ్లి ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన వైద్యం అందించడంతోపాటు ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రావూరి విజయభాస్కర్ మాదిగ, రాష్ట్ర కార్యదర్శి బాణాల అబ్రహం మాదిగ, రాష్ట్ర నాయకులు మేళ్లచెరువు కృష్ణ బాబు, జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి నాగేశ్వరరావు, ఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు పిడమర్తి బాబురావు



మాదిగ,టౌన్ అధ్యక్షులు ఏర్పుల చిన్ని మాదిగ,ఎలమర్తి బన్నీ, కందుల జగదీష్, బచ్చలకూరి విజయ్, జిల్లపల్లి త్రివే లు ఎమ్మార్పీఎస్ కార్యకర్తల పాల్గొన్నారు.



## త్రివేణి లో ప్రపంచ ఆరోగ్య దినోత్సవ వేడుకలు

**ఖమ్మం, (జనంసాక్షి):**
త్రివేణి ఉన్నత పాఠశాలలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ ఆహారపు అలవాట్లు వాటి పర్యవసానాలు గురించి వివరిస్తూ పిల్లలు అంతా కూడా జంక్ ఫుడ్ కు దూరంగా ఉండాలని మనం తీసుకునే కూరగాయలు కానీ పండ్లు గాని ఒకటికి రెండుసార్లు కడిగి వాడుకోవాలని సూచించారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జంక్ ఫుడ్ కు దూరంగా ఉంటూ ఇంటి భోజనాన్ని తీసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో పిల్లలు వివిధ రకాల ఆహార పదార్థాలను ప్రదర్శించారు అలాగే పిల్లలు ఇకనుంచి జంక్ ఫుడ్ కు దూరంగా ఉంటామని అందుబాటులో ఉండే పండ్లు కూరగాయలు, ఆకుకూరలు వాడతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ ముస్తఫా స్వప్న క్యాంపస్ ఇంచార్జ్ విక్టర్ చార్లెస్ ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆరోగ్య దినోత్సవ ర్యాలీ

### వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ నాయక్




**హుజూర్ నగర్ రూరల్, ఏప్రిల్ 7 (జనంసాక్షి):**
మండల పరిధిలోని లింగగిరి గ్రామంలో మంగళవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని, ఆరోగ్య కేంద్ర ఆధ్వర్యంలో ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడానికి ఆరోగ్య సిబ్బంది గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఆరోగ్యమే మహాభాగ్యం అనే నినాదంతో శుభ్రమైన పరిసరాలు, సమతుల్య ఆహారం, వ్యాయామం, మానసిక ఆరోగ్యం, తల్లీ-శిశు ఆరోగ్యం, అంటువ్యాధుల నివారణ వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ నాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరచుకోవాలని సూచించారు. సమయానికి టీకాలు తీసుకోవడం, చేతులు శుభ్రంగా కడుక్కోవడం, శుభ్రమైన తాగునీరు, వినియోగించడం, పొగ త్రాగడం, మద్యపానం నివారించడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. అలాగే గర్భిణీ స్త్రీలు,చిన్నారులు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, అవసరమైన పోషకాహారం తీసుకోవాలని సూచించారు. గ్రామ ప్రజలు ఆరోగ్య కార్యక్రమాల్లో పాల్గొని ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మ, సూపర్ వైజర్ పద్మ, నర్సింగ్ ఆఫీసర్లు రత్నమేరీ, శివ, ఇందిరాలరామకృష్ణ, టీబీ ట్రీట్ మెంట్ సూపర్ వైజర్ మమత, ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## పట్టణ పరిశుభ్రత విషయంలో రాజీపడేది లేదు

### బయోమెట్రిక్ విధానాన్ని పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ సామినేని సుజాత

**మధిర, ఏప్రిల్ 07 (జనంసాక్షి):**
ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తూ మధిర పట్టణ పరిశుభ్రత విషయంలో రాజీపడేది లేదని మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత స్పష్టం చేశారు.మంగళవారం ఉదయం 5 గంటలకి పాశుద్ధ కార్మికుల బయోమెట్రిక్ విధానాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత పరిశీలించి పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడారు.మధిర మున్సిపాలిటీలలో పారిశుధ్య, ఇతర సిబ్బంది హాజరును పకడ్బందీగా నమోదు చేసేందుకు,అవినీతిని అరికట్టేందుకు, సమయపాలన పాటించేందుకు బయోమెట్రిక్ హాజరు విధానాన్ని అమలు చేయటం జరిగిందని తెలిపారు. బయోమెట్రిక్ హాజరు విధానంలో ఉదయం,సాయంత్రం రెండు పూటలా పారిశుద్ధ కార్మికుల వేలిముద్ర ద్వారా హాజరును రికార్డ్ చేస్తుంది..అలాగే వారి జీతాలతో అనుసంధానించబడి ఉంటుంది అని అన్నారు.పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకే పారిశుధ్య కార్మికులు,అధికారులు నిరంతరం కృషి వెయ్యాలి అని అన్నారు.



## దమ్మపేట బార్ అసోసియేషన్ నూతన కమిటీకి ఘన సన్మానం

### మున్నూరు కాపు సంఘం అభినందనలు

**దమ్మపేట ఏప్రిల్ 6 (జనంసాక్షి):**
దమ్మపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన గొంది మురళి మోహన్ సతీమణి కాలం సంధ్యా రాణి,జనరల్ సెక్రటరీగా లక్కినేని నరేంద్ర బాబు,లేడీ రెప్రజెంటేటివ్‌గా టి.అరుణ కుమారి, ట్రెజరర్‌గా తమ బాలరాజు నూతనంగా ఎన్నికైన సందర్భంగా మందలపల్లి మున్నూరు కాపు సంఘం తరపున ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు పుష్పగుచ్చాలు, శాలువాలతో సత్కరించి తమ అభినందనలు తెలియజేశారు.నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నాయకులు న్యాయవాదుల సంక్షేమం,న్యాయ సేవల అభివృద్ధి కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘ సభ్యులు,స్థానిక ప్రముఖులు,న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు అండ సీపీఐ జెండా

- కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపైనిరంతర పోరాటం
- జిల్లా కార్య వర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు




**కోదాడ,( జనంసాక్షి):**
కోదాడ పట్టణంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆధ్వర్యంలో ఇంటింటికీ కార్యక్రమం మంగళవారం శ్రీమన్నారాయణ కాలనీ ,టీచర్స్ కాలనీ, ఉత్తమ్ పద్మావతి నగర్, తదితర ప్రాంతాలలో ప్రజా సమస్యలపై ఇంటింటా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను తీవ్రంగా విమర్శించారు.పెట్రోలు, డీజిల్, వంటగ్యాస్ ధరల పెరుగుదలతో సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ధరల నియంత్రణలో కేంద్రం విఫలమైందని ఆరోపించారు.కార్మిక చట్టాలలో మార్పులు చేసి వారి హక్కులను బలహీనపరుస్తున్నారని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం వల్ల ఉద్యోగ అవకాశాలు తగ్గుతున్నాయని పేర్కొన్నారు. వ్యవసాయ రంగానికి తగిన మద్దతు లేక రైతులు సంక్షోభంలో ఉన్నారని, నిరుద్యోగ సమస్య రోజురోజుకూ పెరుగుతున్నా తగిన చర్యలు తీసుకోవడం లేదన్నారు. విద్య, వైద్య రంగాలను ప్రైవేట్ రంగానికి అప్పగించడం వల్ల పేద ప్రజలు నష్టపోతున్నారని, సంక్షేమ పథకాల కుదింపు ప్రజలపై భారంగా మారిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకుని కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల పై అవగాహన కల్పించారు భవిష్యత్తు పోరాటాలకు ప్రజల సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు . కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్.కె లతీఫ్ సిపిఐ నాయకులు బానోత్ గోపీనాయక్, క్రాంతి, జానీ, లింగయ్య బాల్ మియా, తదితరపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికులకు వేసవి సెలవుల్లో వేతనం ఇవ్వాలి

### సీఐటీయూ జిల్లా నాయకులు మద్దాల ప్రభాకరరావు



**మధిర, ఏప్రిల్ 07 (జనంసాక్షి) :**
మధ్యాహ్న భోజన (వంట) కార్మికులకు వేసవి సెలవుల్లో వేతన ఇవ్వాలని సీఐటీయూ జిల్లా నాయకులు మద్దాల ప్రభాకర్ డిమాండ్ ఎర్రుపాలెం మండల కేంద్రం రామిశెట్టి పుల్లయ్య భవనం నందు సిఐటియు అనుబంధ సంఘం మధ్యాహ్న భోజన కార్మికుల చింతిరాల దేవకరణ అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సదర్భంగా ×మద్దాల ప్రభాకర్× మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన వంట కార్మికులు వేలాది మంది గత 24 సంవత్సరాలుగా అతి తక్కువ వేతనం ఇస్తూ ప్రభుత్వం వెట్టిచాకిరి చేయించుకుంటూ కనీసం వేసవి సెలవుల్లో కూడా వేతన ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నారని విమర్శించారు.. సుదీర్ఘ కాలంగా వంట కార్మికుల యొక్క సమస్యలు పరిష్కారంచేటంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఆయన విమర్శించారు. అనేక పోరాటాల ఫలితంగా వంట కార్మికులకు వెయ్యి నుండి రెండు వేల వేతనం సాధించుకోవటం జరిగిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడితే వంట కార్మికులకు 10వేల వేతనం ఇస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేసారు. వంట కార్మికులకు సామాజిక భద్రత కల్పించే పిఎఫ్, ఈ.ఎస్.ఐ వంటి సౌకర్యాలు కల్పించాలని, ప్రమాద బీమా పథకం వర్తింప చేయాలని, గతంలో అల్పాహారం చేసిన బిల్లులు, పారితోషిక బకాయిలను సత్వరం చెల్లించాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్నం భోజన వంట కార్మికులకు కోడి గుడ్లను, నిత్యావసర వస్తువులను ప్రభుత్వమే ఇవ్వాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విజయ,లక్ష్మి, శాంత కుమారి పార్వతి, తదితర కార్మికులు పాల్గొన్నారు .

## మానవత్వం చాటుకున్న చైర్‌పర్సన్ అనిత

### గాయపడిన విద్యార్థులను పరామర్శించి భరోసా



**ఖమ్మం రూరల్, ఏప్రిల్ 7 (జనంసాక్షి ):**ఎదులాపురం మున్సి పాలిటీ పరిధిలోని సత్యనారాయణ పురం బైపాస్ రోడ్డులో మంగళ వారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఓ స్కూల్ బస్సును లారీ ఢీకొట్టడంతో అందులో ఉన్న విద్యార్థులకు స్వల్పగాయాల య్యాయి. ప్రమాదం సంభవించడంతో భయంతో విద్యార్థులు అక్కడే కూర్చుని ఉండగా, అటుగా వెళుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత వెంటనే స్పందించి సంఘటనా స్థలానికి చేరుకుని విద్యార్థులను పరామర్శించి ధైర్యం చెప్పారు. విద్యార్థుల పరిస్థితిని తెలుసుకుని వారికి ఎలాంటి ప్రమాదం జరగకుండా తక్షణ చర్యలు చేపట్టారు.అలాగే గాయపడిన విద్యార్థులను అంబులెన్స్‌లో ఎక్కించి సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందేలా చర్యలు తీసుకున్నారు. చైర్ పర్సన్ చూపిన చొరవపై స్థానికులు అభినందనలు తెలిపారు.

# విద్యార్థులకి కంప్యూటర్ పరిజ్ఞానం అవసరం

## ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి





**నల్లగొండ ప్రతినిధి,ఏప్రిల్ 7,జనంసాక్షి:** ప్రస్తుత పోటీ ప్రపంచంలో పోటీని ఎదుర్కొనేందుకు విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం అవసరమని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు.మంగళవారం ఆయన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్,జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ లతో కలిసి నల్గొండ జిల్లా శాలిగౌరారం మండలం బైరవుని బండ, పేర్క కొండారం గ్రామాలలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.ముందుగా పేర్క కొండారం గ్రామంలో పార్లమెంట్ సభ్యులు, జిల్లా కలెక్టర్లు 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్డును , 7 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ఎస్ సి కమ్యూనిటీ హాల్ ను, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 4 లక్షల రూపాయల వ్యయంతో ఆధునికరించిన కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించారు.అనంతరం జిల్లా పరిషత్తు హైస్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థులు పోటీని తట్టుకొని నిలబడేందుకు కంప్యూటర్ పరిజ్ఞానాన్ని సంపాదించాలని, విద్యార్థులకు తలెత్తే సందేహాలను ఉపాధ్యాయుల ద్వారా అలాగే గూగుల్ ద్వారా నివృత్తి చేసుకోవాలని , అందుకు కంప్యూటర్ పరిజ్ఞానం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.గ్రామస్థాయిలో ప్రజాప్రతినిధులు ప్రజలకు అవసరమైన పనులను చేసేందుకు కృషి చేయాలని, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు పేదవారికి అందేలా చూడాలని కోరారు.జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాలు జోడెడ్ల లాంటివని, వాటి ఫలితాలు నిరుపేదలకు అందినప్పుడే అవి సద్వినియోగం అవుతాయని అన్నారు .ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా వివిధ అభివృద్ధి ,సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతున్నదని, వాటన్నిటిని ఉపయోగించుకోవాలని కోరారు.బాలవికాస్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు కంప్యూటర్లు అందించడం అభినందనీయమని అన్నారు. రాబోయే రోజుల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రానున్నందున, విద్యార్థులు కంప్యూటర్ పరిజ్ఞానాన్ని మరింత పెంపొందించుకోవాలని, ప్రపంచాన్ని జయించే విధంగా ప్రపంచం వైపు అడుగులు వేయాలని కోరారు.స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, నల్గొండ ఆర్ డి ఓ వై. అశోక్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఈఈ గిరిధర్ ,ఎంఈఓ ,మార్కెట్ కమిటీ చైర్మన్ ,తహసిల్దార్, ,సర్పంచ్ నాగలక్ష్మి ఎంపీడీవో ,తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.



# ఆరోగ్యవంతమైన వ్యక్తులే సమాజానికి పునాది: డాక్టర్ రాజేష్

## ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ



**పెన్ పహాడ్, ఏప్రిల్ 07(జనంసాక్షి) :** ఆరోగ్యవంతమైన వ్యక్తులే బలమైన సమాజానికి పునాది అని ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తూ సమయానికి వైద్య పరీక్షలు చేయించుకోవాలని మండల వైద్యాధికారి డాక్టర్ రాజేష్ అన్నారు. మంగళవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల వైద్యాధికారి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని గ్రామ పంచాయతీ కార్యాలయం వరకు అవగాహన ర్యాలీ నిర్వహించి, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ రాజేష్ మాట్లాడుతూ ప్రజలకు వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాహారం ప్రాముఖ్యత, వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వైద్య పరీక్షలు చేయించుకోవాలనితెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి తాడూరి వెంకన్న, సూపర్వైజర్లు పూలమ్మ, వెంకయ్య, ఎమ్మెల్ హెచ్ పి లు, ఎం పి హెచ్ ఎ(యం), ఎం పి హెచ్ ఎ (ఎఫ్)లు, ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# రైతాంగాన్ని కార్పొరేట్‌లకు అప్పగించే కుట్రలను అడ్డుకోవాలి

**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 7 (జనం సాక్షి):** కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ సంస్థలకు అప్పగించే విధానాలు అమలు చేయాలని చూస్తోందని అఖిలభారత కిసాన్ సంఘం నాయకుడు జూలకంటి రంగారెడ్డి ఆరోపించారు. పోచంపల్లిలో నిర్వహించిన జిల్లా మహాసభలో మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన హామీలు, ముఖ్యంగా కనీస మద్దతు ధరలు, ఆదాయం రెట్టింపు వంటి వాగ్దానాలు అమలు కాలేదని విమర్శించారు. తెలంగాణ రైతు సంఘం నాయకులు పోతినేని సుదర్శన్, తీగల సాగర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కూడా రైతులకు ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయలేదని అన్నారు. వ్యవసాయానికి బడ్జెట్ కేటాయింపులు తగ్గాయని, రైతు బీమా, రుణమాఫీ పూర్తి కాలేదని పేర్కొన్నారు. ఈనెల 13న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని రైతులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎండి జహంగీర్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నరసింహ, ఆహ్వాన సంఘం గౌరవ అధ్యక్షులు గూడూరు అంజిరెడ్డి, మేక అశోక్ రెడ్డి, కోట రామచంద్రారెడ్డి, చీరిక అలివేలు, కర్నాలు జిల్లా ప్రధాన కార్యదర్శి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గద్దం వెంకటేష్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సహాయ కార్యదర్శులు బూరుగు కృష్ణారెడ్డి, దొడ యాదిరెడ్డి, కందడి సత్తిరెడ్డి, నాయకులు మంచాల మధు, దుబ్బాక జగన్, గూడూరు బుచ్చిరెడ్డి, పగిళ్ల లింగారెడ్డి, అందెల జ్యోతి, వడ్డేపల్లి యాదగిరి, బుగ్గ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా తూముల సురేష్ రావు పుట్టిన రోజు వేడుకలు

**పెన్ పహాడ్, ఏప్రిల్ 07(జనం సాక్షి) :** కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు తూముల సురేష్ రావు పుట్టిన రోజు వేడుకలను మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ వగ్గు రవి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. అనంతరం మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ లో భారీ కేక్ కట్ చేసి బాణా సంచాలు పేల్చి కార్యకర్తలకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఒగ్గు రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ సురేష్ రావు నిండు నూరేళ్ల ఇలాంటి పుట్టిన రోజులు జరుపుకోవాలనిఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో ఆయా గ్రామాల గ్రామ శాఖల అధ్యక్షులు, మండల నాయకులు చనగాని రాంబాబు, ఎస్కే సైదులు, ఉప సర్పంచ్ గుండెబోయిన జానయ్య, వార్డ్ సభ్యులు నిమ్మల బోయిన సౌజన్య మల్లేష్, కొండ సైదమ్మ సుధాకర్, మాజీ ఉపసర్పంచ్ వగ్గు సైదులు, ఎస్ .కే. నజీర్, ఒగ్గు బిక్షం, మున్నా కొమ్ములయ్య, పేరూరి వెంకటేష్, గుండెబోయిన మల్లేష్, జంజిరాల గోపి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



బీసీటీయు రాష్ట్ర అధ్యక్షులు బెల్లంకొండ రామ్మూర్తి బీసీటీయు జిల్లా నూతన కమిటీ ఎన్నిక

# పీఆర్సీని వెంటనే ప్రకటించాలి

**సూర్యాపేట(జనంసాక్షి):** గత 8 ఏళ్లుగా ఉపా ధ్యాయులకు పదవ తరగతి వార్షిక పరీక్ష పేపర్ల మూల్యాంకనంలో రెమ్యునరేషన్ పెంచడం లేదని,తక్షణమే రెమ్యునరేషన్ పెంచి, కేంద్రాల వద్ద మౌలిక వసతులు కల్పించాలని బీసీ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బెల్లంకొండ రామ్మూర్తి గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జిల్లా కేంద్రంలోని భావ్యం జూనియర్ కళాశాలలో ఆయన అధ్యక్షతన బిసిటియు జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఆ సంఘ జిల్లా అధ్యక్షులుగా బెల్లంకొండ సైదులు, ప్రధాన కార్యదర్శిగా నేరెళ్ల దేవరాజు, కోశాధికారిగా మండవ సైదులు, గౌరవ అధ్యక్షులుగా పోతురాజు నరసయ్య ఎన్నికయ్యారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి బలోపేతం చేసేలా ప్రత్యేక నిధులు కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ, రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. ఉపాధ్యాయులకు కొత్త పిఆర్సిని ప్రకటించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ టీచర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొన్నె శంకర్ గౌడ్, నల్గొండ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంకటరమణ, బి.శ్రీనివాస్, ఎన్నికల పరిశీలకులు లింగాల రవి గౌడ్, మన్సూరి నాగన్న, దొంగర మహేష్, నిమ్మల శ్రీనివాస్, బైరు వీరస్వామి, నాయకులు అల్లాడి సత్యనారాయణ, సురభి శ్రీధర్, రాచకొండ నాగయ్య, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.